RNI No - APTEL/2022/81596

# జనోదయ

janodaya

కరీంనగర్ శుక్రవారం 20.02.2026 సంపుటి : 03 సంచిక :77 పేజీలు : 08 వెల : రూ.5

Karimnagar Friday 20.02.2026 Volume: 03 Issue 77 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

## ఇంటర్ హాల్‌టికెట్ల విడుదల



**హైదరాబాద్, ఫిబ్రవరి 19 :** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను గురువారం ఇంటర్‌బోర్డు విడుదల చేసింది. పరీక్షలు ఈ నెల 25 నుంచి జరుగనున్నాయి. ఇంటర్‌బోర్డు హాల్‌టికెట్లను కళాశాలల లాగిన్‌లో అందుబాటులో ఉంచింది. ప్రిన్సిపాళ్లను కలిసి తీసుకోవచ్చని విద్యార్థులకు సూచించింది. కాగా ఎప్‌సెట్ దరఖాస్తుల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. ఇంటర్ హాల్‌టికెట్ల ఆధారంగానే దరఖాస్తు చేసుకోవాల్సి ఉన్నందునా.. కళాశాలలకు పంపించారు. మరో రెండు, మూడు రోజుల్లో విద్యార్థులకు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొనే అవకాశం కల్పించారు. ఈ విద్యాసంవత్సరంలో క్యూఆర్ కోడ్‌తో హాల్‌టికెట్లను ముద్రించారు.

# ఇలానే పనిచేయండి

- ప్రభుత్వం-పార్టీ సమన్వయం బాగుంది..
- సీఎం, మంత్రులు, పీసీసీ చీఫ్‌తో కాంగ్రెస్ అధిష్ఠానం
- మునిసిపల్, స్థానిక సంస్థల్లో విజయంపై అభినందనలు
- తెలంగాణలో రెండేళ్ల పాలన, పార్టీ పనితీరుపై సంతృప్తి
- సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన సీఎం రేవంత్ రెడ్డి
- ఆరు గ్యారెంటీలతోపాటు హామీలన్నీ అమలు చేయండి
- రేవంత్‌రెడ్డి, మహేశ్‌గౌడ్‌లకు రాహుల్, ఖర్గే సూచన




3

తెలంగాణలో రెండేళ్ల పాలనను కాంగ్రెస్ అధిష్ఠా నం ప్రశంసించింది. పార్టీ పనితీరు పైనా సంతృప్తి వ్యక్తం చేసింది. ప్ర భుత్వం, పార్టీ సమన్వయంతో పని చేస్తున్నాయని కితాబిచ్చింది. ఇలాగే కలిసి ముందుకెళ్లాలని సూచించింది. మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడంపై అభినందనలు తెలిపింది. 2029లో కేంద్రంలో అధికారంలోకి రావడం, పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడంపై అధిష్ఠానం దృష్టి సారించింది. అందులో భాగంగా గురువారం ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధికారిక నివాసంలో తెలంగాణ నేతలతో ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగో పాల్‌లు సమావేశం నిర్వహించారు.

## కేసీఆర్ ఎవరికి జాతిపిత?

- తెలంగాణ మీ అయ్య జాగీరా..?
- ఇంకెన్నాళ్లు సెంటిమెంట్ రాజకీయాలు
- కడియం శ్రీహరి ఘాటు వ్యాఖ్యలు



5

దేశానికైనా, రాష్ట్రానికైనా ఉన్నది ఒక్కరే జా తిపిత.. ఆయనే మహాత్మా గాంధీ.. కేసీఆర్ ను జాతిపిత అని చెప్పుకోవడానికి బీఆర్ఎస్ నాయకులకు సిగ్గు ఉండాలని స్టేషన్ ఘన పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్ర స్థా యిలో విమర్శించారు.

## రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

అక్రమ కేసులు పెడుతున్న పోలీసు అధికారులను వదిలి పెట్టబోం : హరీశ్‌రావు

ప్రజలిచ్చిన తీర్పును గౌరవించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు.



3

## గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ జ్యూరీ కమిటీలో కీలక మార్పు

**తమ్మారెడ్డి భరద్వాజాకు బాధ్యతలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 19 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సినిమా రంగానికి ఇచ్చే అత్యున్నత పురస్కారాలైన గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ ప్రక్రియను వేగవంతం చేసింది. ఈ క్రమంలో జ్యూరీ కమిటీలో కీలకమైన మార్పు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్‌లో భాగంగా ఇచ్చే 'స్పెషల్ అవార్డ్స్' విభాగం జ్యూరీ చైర్మన్‌గా ప్రముఖ నిర్మాత, విశ్లేష కుడు తమ్మారెడ్డి భరద్వాజాను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఇప్పటి వరకు ఈ బాధ్యతల్లో ఉన్న లెజెండరీ దర్శకుడు కె. రాఘవేంద్రరావు స్థానంలో ఇప్పుడు తమ్మారెడ్డి భరద్వాజ బాధ్యతలు స్వీకరించనున్నారు. చలనచిత్ర పరిశ్రమలో తమ్మారెడ్డికి ఉన్న సుదీర్ఘ అనుభ



వం, సామాజిక అంశాలపై ఆయనకున్న అవగాహనను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## ఏఐ మనల్ని శాసించొద్దు
# మనమే ఏఐని శాసించాలి

- ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలి
- మానవ అభివృద్ధిలో ఏఐది కీలక భూమిక
- కృత్రిమ మేధను ఉపయోగించుకోవడంలో దేశ యువత ఆసక్తి
- ప్రధాని నరేంద్ర మోదీ

2

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునః సమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు'లో గురువారం ప్రధాని ప్రసంగించారు.



## కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్

ఐదుగురు మావోయిస్టులు మృతి



ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దు ల్లోని కర్రెగుట్టల్లో గురువారం ఉదయం నుంచి భద్రతాబలగాలకు, మావోయిస్టులకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది.

2

# ఏఐ మనల్ని శాసించొద్దు
# మనమే ఏఐని శాసించాలి

ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలి

మానవ అభివృద్ధిలో ఏఐది కీలక భూమిక

కృత్రిమ మేధను ఉపయోగించుకోవడంలో దేశ యువత ఆసక్తి

ప్రధాని నరేంద్ర మోదీ

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచన లకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునః సమీక్షించేలా ఉండా లని చెప్పారు. దేశ రాజ ధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు'లో గురువారం ప్రధాని ప్రసంగించారు.



**న్యూఢిల్లీ:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అంద నంత దూరంలో ఉందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునః సమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు'లో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూ మిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు. మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోందని చెప్పారు. కృత్రిమ మేధను ఉపయోగించుకోవడంలో దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలిపారు. భారత్‌లో ఏఐ పురో భివృద్ధి ఒక చరిత్రగా నిలుస్తుందన్నారు. కృత్రిమ మేధకు పరివర్తన శక్తి ఉందని ప్రధాని చెప్పారు. దాన్ని దుర్విని యోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుందని, అదే సద్విని యోగం చేసుకుంటే పరిష్కారాలు చూపుతుందని అన్నా రు. మనుషులు, సాంకేతికత కలిసి అభివృద్ధి పయనం సాగించే శకంలో మనం ఉన్నామని తెలిపారు. భవిష్య త్తులో ఏఐ ఏం చేయగలదో కాదు.. ప్రస్తుతం కృత్రిమ మేధను ఉపయోగించి మనం ఏం చేయగలమనేదే అస లు ప్రశ్న అని అన్నారు. ప్రజా సంక్షేమం, శ్రేయస్సే ఏఐ కి మన బెంచ్‌మార్కులు అని, మానవ కేంద్రీకృత ఏఐ నిర్మాణం మన లక్ష్యం అవ్వాలని ప్రధాని అన్నారు. కృత్రి మ మేధ మనలను శాసించకూడదని, మనమే ఏఐని శాసించాలని మోదీ చెప్పారు. కృత్రిమ మేధ వినియో గంలో 'మానవ్ విజన్' ఉండాలని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్

**ఐదుగురు మావోయిస్టులు మృతి**

ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దు ల్లోని కర్రెగుట్టల్లో గురువారం ఉద యం నుంచి భద్రతాబలగాలకు, మావోయిస్టులకు మధ్య భారీ ఎన్ కౌంటర్ జరిగింది. ఇరువర్గాల మ ధ్య ఎదురుకాల్పులు ఇంకా కొనసా గుతున్నట్లు తెలిసింది. భద్రతాబల గాల కాల్పుల్లో ఐదుగురు మావో యిస్టులు మృతి చెందినట్లు సమా చారం. మృతుల వివరాలను అధికా రవర్గాలు వెల్లడించాల్సి ఉంది. 'న క్సల్స్ మిషన్-2026' లో భాగంగా సీఆర్పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు 'కేజీహెచ్-2' (కర్రె గుట్టలు హిల్స్-2) ను రెండు రోజుల క్రితం ప్రా రంభించాయి. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి దేవ్‌జీ, జూనియర్ క్యా డర్‌కు చెందిన బెటాలియన్ ఇన్ ఛార్జి కేసా సోధి కోసం రెండు వేల మందితో కూడిన బలగాలు వేటను ప్రారంభించాయి. కాగా 2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని నిర్మూలించాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం 2024లో మావోయిస్టుల కోసం భారీ ఆపరేషన్‌లను చేపట్టింది. సీఆర్పీఎఫ్, కోబ్రా, డీఆర్జీ, సీఏఎఫ్ సంయుక్త బలగాలు గత ఏడాది ఏప్రిల్ నెలలో 21 రోజులపాటు కర్రెగుట్టల్లో నిర్వహించిన భారీ ఆపరేషన్‌లో 31 మంది మావోయి స్టులు మృతిచెందారు. అయితే అక్కడినుంచి మావోయిస్టు పార్టీ సీనియర్ క్యాడర్ తప్పించుకుంది. ప్రస్తుతం కర్రెగుట్టల్లోని తడపల,



పాములూరు, ముర్రుమూరు, దోలీ వంటి ప్రాంతాల్లో ఎఫ్‌ఓబీ (ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్) లను ఏర్పాటు చేసి సీఆర్పీఎఫ్ బలగాలు నిత్యం ఆపరేషన్ చేపడుతున్నాయి. తాజాగా చేపట్టిన 'కేజీహెచ్-2' సైతం అత్యంత వ్యూహాత్మక ఆపరేషన్‌గా భావిస్తున్నారు.

# నిర్మాణ పనులను వేగవంతం చేయాలి



**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**జనోదయ, ఉమ్మడి ఆదిలాబాద్**

విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకో వాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల జి ల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పరి ధిలో నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశా లలు, సంక్షేమ వసతి గృహాలలో సకల సదు పాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం కృషి చే స్తుందని, ఈ క్రమంలో చేపట్టిన భవన ని ర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బెల్లంపల్లి పట్ట ణంలోని రామ్ నగర్ ప్రాంతంలో చేపట్టిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పను లను సందర్శించి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఇం టిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ ప నులను సందర్శించారు. ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశా లల ద్వారా విద్యార్థులకు ఒకే చోట సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసు కుంటుందని, ఈ క్రమంలో పనులను వేగవం తం చేయాలని తెలిపారు.

## ఆర్డీటిఎఫ్‌సిఆర్ఏ
# పునరుద్ధరణకు కృషి చేస్తా

**ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా**

**జనోదయ:డి. హీరేహాళ్ ఫిబ్రవరి 19**

అనంతపురం జిల్లాలో ప్రజలకు విస్తృత సే వలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ విషయంలో జరుగుతున్న తీవ్ర ఆలస్యాన్ని జిల్లా ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. గురువారం మధ్యాహ్నం అసెంబ్లీలోని ముఖ్యమంత్రి ఛాం బర్‌లో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, ఎమ్మె స్ రాజులు కలిసి ఈ మేరకు విన్నవించారు. ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరణ విషయంలో తీవ్ర జాప్యం కారణంగా ఆర్డీటీ సంస్థకు నిర్వ హణ కష్ట సాధ్యంగా మారిందని వివరిం చారు. సంస్థ నిర్వహణ కోసం కొన్ని ఆస్తుల ను విక్రయించాలని ఇప్పటికే నిర్ణయం తీసు కోవడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నా రు. గతంలో వైసీపీ హయాంలో ఆర్డీటీ. సం స్థకు ఈ సమస్య ఉత్పన్నమైందన్నారు. అప్ప ట్లో సకాలంలో పాలకులు స్పందించని కాం ణంగా ఇది వారసత్వంగా కొన సాగుతోంద



న్నారు. అందువల్ల కేంద్ర ప్రభుత్వంతో చ ర్చించి త్వరగా ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరిం చేలా చూడాలని విన్నవించారు. ముఖ్యమంత్రి శుక్రవారం ఢిల్లీ పర్యటన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. ప్రజా ప్రతినిధుల విన్నపం మేరకు ముఖ్యమంత్రి స్పందిస్తూ, ఆర్డీటికి అండగా ఉంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటికే చాలాసార్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్లామని సీఎం. గు ర్తు చేశారు. ఈ విషయంపై ఢిల్లీ పెద్దలతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ఆయన భరోసా కల్పించారు.

# ఇలాగే పనిచేయండి

**ప్రభుత్వం-పార్టీ సమన్వయం బాగుంది..**

**సీఎం, మంత్రులు, పీసీసీ చీఫ్‌తో కాంగ్రెస్ అధిష్ఠానం**

**మునిసిపల్, స్థానిక సంస్థల్లో విజయంపై అభినందనలు**

**తెలంగాణలో రెండేళ్ల పాలన, పార్టీ పనితీరుపై సంతృప్తి**

**సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన సీఎం రేవంత్ రెడ్డి**

**ఆరు గ్యారెంటీలతోపాటు హామీలన్నీ అమలు చేయండి**

**రేవంత్‌రెడ్డి, మహేశ్‌గౌడ్‌లకు రాహుల్, ఖర్గే సూచన**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 :** తెలంగాణలో రెండేళ్ల పాలనను కాంగ్రెస్ అధిష్ఠానం ప్రశంసించింది. పార్టీ పనితీరుపైనా సంతృప్తి వ్యక్తం చేసింది. ప్రభుత్వం, పార్టీ సమన్వయంతో పని చేస్తున్నారని కితాబిచ్చింది. ఇలాగే కలిసి ముందుకెళ్లాలని సూచించింది. మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడంపై అభినందనలు తెలిపింది. 2029లో కేంద్రంలో అధికారంలోకి రావడం, పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడంపై అధిష్ఠానం దృష్టి సారించింది. అందులో భాగంగా గురువారం ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధికారిక నివాసంలో తెలంగాణ నేతలతో ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌లు సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచంద్‌రెడ్డి హాజరయ్యారు. సుమారు రెండు గంటలకు పైగా జరిగిన ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన, పార్టీ పనితీరుపై కూలంకషంగా చర్చించారు. తెలంగాణలో రెండేళ్ల పాలనపై ప్రజలు సంతోషంగా ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. 'మీ ప్రజెంటేషన్ బాగుంది. కానీ.. మంత్రులు, పీసీసీ చీఫ్ ఏమంటారు?' అని రాహుల్ ప్రశ్నించినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి సారథ్యంలో సమష్టిగా పని చేస్తున్నామని మంత్రులు చెప్పగా.. ప్రభుత్వం, పార్టీ సమన్వయంతో ముందుకెళ్తున్నామని పీసీసీ చీఫ్ బదులిచ్చినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలు సహా హామీలన్నీ అమలు చేయాలని అధిష్ఠానం సూచించినట్లు తెలిసింది. బీఆర్ఎస్, బీజేపీ పరిస్థితి ఏంటని రాహుల్ అడగ్గా.. బీఆర్ఎస్ పని అయిపోయిందని, బీజేపీ గతం కంటే మరింత బలహీనపడిందని సీఎం రేవంత్ వివరించినట్లు సమాచారం. కరీంనగర్ సంగతి ఏంటని రాహుల్ ప్రశ్నించగా.. ఆ ఒక్క స్థానంలోనే బీజేపీ గెలిచిందని, స్థానిక పరిస్థితుల ప్రభావంతో అలా జరిగిందని సీఎం, పీసీసీ చీఫ్ వివరించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. బీఆర్ఎస్, బీజేపీని మరింత కట్టడి చేయాలని రాహుల్ సూచించినట్లు సమాచారం. 2029 ఎన్నికలపై ఇప్పటి నుంచే దృష్టి సారించాలని చెప్పినట్లు తెలిసింది. ఇలాగే ప్రభుత్వం, పార్టీ కలిసి ముందుకు వెళ్లాలని సూచించినట్లు సమాచారం. మేడారం జాతర వివరాలను అడిగిన రాహుల్.. వన దేవతల ప్రాశస్త్యంపై జాతీయ స్థాయిలో ఒక సినిమా తీస్తే బాగుంటుందని అన్నట్లు తెలిసింది. రేవంత్‌రెడ్డి, మహేశ్ గౌడ్, భట్టి విక్రమార్క, ఉత్తమ్‌లతో ఖర్గే, రాహుల్, వేణుగోపాల్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. త్వరలో జరగబోయే రాజ్యసభ ఎన్నికలు, అభ్యర్థుల ఖరారు, రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు తదితర అంశాలపై చర్చించారు. ఈ భేటీలో రాజగోపాల్‌రెడ్డి అంశంపై చర్చ జరిగినట్లు తెలిసింది. రాజగోపాల్‌ను ఢిల్లీకి పిలిచి తామే స్వయంగా మాట్లాడతామని రాహుల్, ఖర్గే చెప్పినట్లు సమాచారం. మంత్రుల మధ్య అభిప్రాయ భేదాలు ఉన్నట్లు తరచూ మీడియాలో వస్తోందని, దానిపై శ్రద్ధ పెట్టాలని సూచించినట్లు తెలిసింది. అలాగే, రెండు రాజ్యసభ స్థానాలకు అభ్యర్థుల ఎంపికపైనా చర్చ జరిగింది. ఒక స్థానంలో మళ్లీ అభిషేక్ సింఘ్వీకి అవకాశం ఇవ్వడంపై ఏకాభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. మరో అభ్యర్థిపై వారంలో మళ్లీ పిలుస్తామని, అప్పుడు ఖరారు చేద్దామని రాహుల్, ఖర్గే చెప్పినట్లు తెలిసింది.



---

### మే నెల మొదటి వారంలో

## కవిత కొత్త పార్టీ ప్రకటన

**హైదరాబాద్, ఫిబ్రవరి 19:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ పార్టీ ప్రకటనకు ముహూర్తం ఖరారు చేశారు. మే నెల మొదటి వారంలో మంచి రోజు చూసుకుని పార్టీని అధికారికంగా ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. పార్టీ పేరులో 'తెలంగాణ' అనే పదం తప్పనిసరిగా ఉంటుందని కవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తన మొదటి ఛాయిస్ సిద్దిపేట అని, రెండో ఛాయిస్ బోధన్ అని పేర్కొన్నారు.భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ ఉండదని, ప్రధాన ప్రతిపక్షంగా తామే అవుతామని కవిత ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తామే వస్తామని, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా పోటీ చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ దారిలోనే వెళ్తోందని, కొత్త తరహా రాజకీయం చేయడం లేదని విమర్శించారు. తన పార్టీ వ్యక్తుల మీద కాకుండా వ్యవస్థల మీద నడవాలన్నారు. ప్రాంతీయ పార్టీలు లీడర్ సెంట్రిక్‌గా ఉంటాయని.. కానీ వ్యవస్థ నిర్మాణం జరగాలని,సైద్ధాంతిక పునాది ఉండాలని అన్నారు. మహిళలను అవమానించవద్దన్నారు కవిత.వైఎస్ షర్మిలా రెడ్డి నేడు ఏపీలో ఒక జాతీయ పార్టీకి అధ్యక్షురాలిగా ఉన్నారని.. కానీ, షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడం ప్రజలకు నచ్చలేదని తెలిపారు. చిరంజీవి పార్టీ పెట్టి మూసివేయలేదా అని ప్రశ్నించారు. 'నా లైన్‌లో నేను వెళ్తున్నా.. నా ప్రయత్నం నాది' అని అన్నారు. తెలంగాణ వాదమే తమ పార్టీ మొదటి లైన్ అని తేల్చిచెప్పారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కింది స్థాయి నుంచి వచ్చినవారు కేంద్ర మంత్రులు అయ్యారని చెప్పుకొచ్చారు. కొత్త తరానికి తాను పెట్టబోయే పార్టీలో అవకాశాలు ఉంటాయని కవిత పేర్కొన్నారు.

## రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

**అక్రమ కేసులు పెడుతున్న పోలీసు అధికారులను వదిలి పెట్టబోం : హరీశ్‌రావు**



**ఆదిలాబాద్ :** ప్రజలిచ్చిన తీర్పును గౌరవించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ అడుగులకు మడుగులు ఒత్తుతున్న పోలీసుల అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, వదిలి పెట్టబోమని హెచ్చరించారు.ఆదిలాబాద్ జైలులో ఉన్న మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను గురువారం పరామర్శించారు. అనంతరం జైలు బయట హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. క్యాతనపల్లి మున్సిపల్‌లో 22 స్థానాలకు గాను 14 స్థానాలను బీఆర్ఎస్ గెలిస్తే, ప్రజలు ఇచ్చిన తీర్పును అంగీకరించకుండా, చైర్మన్ ఎన్నిక రోజు కావాలనే పోలీసు బందోబస్తు లేకుండా చేసి, చైర్మన్ ఎన్నిక జరగకుండా వాయిదా పడేలా చేశారని ఆరోపించారు.అధికారులు, పోలీసుల సమక్షంలో, మంత్రి వివేక్ చూస్తుండగానే దళిత, గిరిజన, మహిళా కౌన్సిలర్లపై దౌర్జన్యంగా, అసభ్యంగా ప్రవర్తించారని విమర్శించారు. బాల్క సుమన్, కోవ లక్ష్మిలను లోపలికి పంపించకుండా కేవలం కాంగ్రెస్ మంత్రిని ఎలా పంపిస్తారని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులపై దాడి చేశారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులే దాడులు చేశారంటూ పోలీసులు అక్రమ కేసులు నమోదు చేసి బాల్క సుమన్‌ను అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాతన్‌పల్లి, జనగామ, ఇబ్రహీంపట్నం, ఆమనగల్‌లో బీఆర్ఎస్ నాయకులను, కౌన్సిలర్లను పోలీసు బలగాలతో భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. జనగామలో ఓటింగ్ కోసం బీఆర్ఎస్ కౌన్సిలర్ చేతి పైకెత్తితే, వెనుక నుంచి కాంగ్రెస్ కౌన్సిలర్లు చేతులు పట్టి లాగి బెదిరించే ప్రయత్నం చేశారని, అందులో దళిత మహిళ చేయి పట్టుకొని అసభ్యంగా ప్రవర్తించడం దుర్మార్గమని పేర్కొన్నారు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మెజారిటీ ఉన్నా గాని తాము అరాచకానికి పాల్పడలేదని వెల్లడించారు. బాల్క సుమన్‌ను వెంటనే విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# పదిలో వంద శాతం రావాలి

**వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**జనోదయ, వరంగల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 19:**



పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత వంద శాతం వచ్చేలా కృషి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎంఈవోలు, హెడ్ మాస్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...విద్యార్థుల ఫలితాల మెరుగుదలకు పాఠశాల స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత హెడ్ మాస్టర్లను ఆదేశించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి,లేనిచో క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి ఆదేశించారు. ప్రస్తుత సమయం అత్యంత కీలకమైనదని, విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు శ్రద్ధ తీసుకుని సబ్జెక్ట్‌ల వారిగా ప్రత్యేక క్లాసులు నిర్వహించి ఉత్తీర్ణత పెంచుటకు కృషి చేయాలి అని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పదవ తరగతి పరీక్షల సమయం అత్యంత కీలకమని, ప్రణాళికల అమలు, పర్యవేక్షణ చర్యలు కచ్చితంగా తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి గారే కృష్ణమూర్తి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ యు సృజన్ తేజ, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ అరుణ, జి సి డి ఓ ఫ్లోరెన్స్, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ కే శ్రీనివాస్ , విజయ్ కుమార్ , వేణుగోపాల్ , మండల విద్యాశాఖ అధికారులు, జిల్లాలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**పిఎం శ్రీ స్కూల్ సమీక్ష...**

జిల్లాలో 16 పీఎం శ్రీ స్కూల్స్ ఉండగా అందులోని పిల్లల సౌకర్యం స్పోర్ట్స్ తదితర అవసరాలకు ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ను ప్రణాళికబద్ధంగా ఖర్చు చేసి స్కూల్స్ ను ఆధునీకరించే విధంగా ఆకర్షణీయంగా ప్రభుత్వ పాఠశాలలు ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ సంబంధిత స్కూల్ హెడ్మాస్టర్లను ఆదేశించారు. పిఎం శ్రీ స్కూల్స్ ఆధునీకరణలో భాగంగా ఇంజనీరింగ్ వర్క్ పెండింగ్ ఉన్నట్లయితే ఉన్న నిధులను ఖర్చు చేసి పనులు పూర్తి చేయాలని టి డబ్ల్యూ ఈ ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అరుణ్ కుమార్‌ను ఆదేశించారు.

# సోలార్ విలేజ్‌గా ఆత్మకూరు

**సోలార్ వ్యవస్థ ప్రోత్సాహంలో ప్రభుత్వం ముందంజ**

**సోలార్ పవర్ వ్యవస్థ పర్యావరణానికి రక్ష**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**జనోదయ, పరకాల, ఫిబ్రవరి 19:**

ఆత్మకూర్ గ్రామం మోడల్ సోలార్ విలేజ్‌గా ఎంపికైన సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, డీసీసీ అధ్యక్షులు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డితో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సోలార్ ప్యానెల్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సోలార్ వ్యవస్థను విస్తృతంగా ప్రోత్సహిస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలను ఇంధన స్వయంసమృద్ధి, నెట్-జీరో దిశగా తీసుకెళ్లే వినూత్న కార్యక్రమంలో భాగంగా ఆత్మకూర్ గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్‌గా ఎంపిక చేయడం గర్వకారణమన్నారు. సోలార్ విద్యుత్ వినియోగం పెంపొందించి, విద్యుత్ ఖర్చులను తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందన్నారు. సోలార్ పవర్ వ్యవస్థ ద్వార విద్యుత్ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి అని, నిరంతర విద్యుత్ సరఫరా సాధ్యమవుతుంది అన్నారు. ప్రభుత్వ సబ్సిడీలు, దీర్ఘకాలిక ఆర్థిక ప్రయోజనం పొందుతారన్నారు. అనంతరము ఆత్మకూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశానికి హాజరైనారు. పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.

# బీఆర్ఎస్ బంద్ విజయవంతం

**జనోదయ మందమర్రి ఫిబ్రవరి 19:**



చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ అక్రమ అరెస్టు ను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన జిల్లా బంద్ పిలుపు గురువారం పట్టణంలో, మండలంలో, క్యాతనపల్లి లో విజయవంతం అయింది. పట్టణంలో ఉదయం నుండి బిఆర్ఎస్ నాయకులు మార్కెట్ పుర వీధులలో తిరుగుతూ వ్యాపారులు బంద్ లో పాల్గొనాలని కోరగా వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలను మూసి బంద్‌కు మద్దతు పలికారు. బందను పురస్కరించుకొని పట్టణం లోని వ్యాపార, వాణిజ్య సంస్థలు, బ్యాంకులు, పెట్రోల్ బంకులు బంద్ పాటించాయి. ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా బందుకు మద్దతు ఇచ్చి బందులో పాల్గొనగా ప్రభుత్వ విద్యా సంస్థలను నాయకులు బంద్ చేయించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ క్యాతనపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి కోరం లేకున్నప్పటికీ రాష్ట్ర మంత్రి వివేక్ కుట్రపూరితంగా వ్యవహరిస్తూ చైర్మన్ పదవిని సాధించేందుకు కుట్ర రాజకీయాలకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్, సీపీఐ కూటమి అభ్యర్థులు 14 మంది కౌన్సిలర్‌లుగా గెలిచినప్పటికీ రాజకీయ కుట్రలకు పాల్పడు తూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ కుట్ర పూరితంగా ఎన్నికలు వాయిదా వేశారని విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బాల్క సుమన్ పోరాడు తుంటే అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపించారని, ఎన్ని కేసులు పెట్టినా క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని బిఆర్ఎస్ పార్టీ సాధించి తీరుతుందని వారు స్పష్టం చేశారు. ఇప్పటి కైనా రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను వెనక్కి తీసుకొని బాల్క సుమన్ ను బేషరతుగా విడుదల చేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మద్ది శంకర్, కొంగల తిరుపతి రెడ్డి, తోట సురేందర్, బట్టు రాజ్ కుమార్‌లు పాల్గొన్నారు.

# రెండవ యాదాద్రిగా కొడవటంచ ఆలయం

**ఎంపీ డాక్టర్ కడియం కావ్య**



**జనోదయ, భూపాలపల్లి, ఫిబ్రవరి 19:**

రేగొండ మండలం కొ డవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని తెలంగాణలో రెండవ యాదాద్రిగా తీర్చి దిద్దుతామని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. రేగొండ మండలం కొడవటంచ గ్రామంలో ఈ నెల 21వ తేదీన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానము పునఃప్రతిష్ఠాపన నేపథ్యంలో గురువారం ఆలయానికి చేరుకున్న ఎంపీ స్థానిక శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణతో కలిసి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 12.15 కోట్ల భారీ నిధులతో ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టిందన్నారు. ఇటీవల ఫిబ్రవరి 8న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ అభివృద్ధి పనులను, అతిథి గృహాన్ని ప్రారంభించారని తెలిపారు. యాదాద్రి తరహాలో కొడవటంచను తీర్చిదిద్ది, గ్రామీణ పర్యాటక రంగాన్ని, ఆర్థిక ప్రగతిని పెంపొందించడం ప్రభుత్వ లక్ష్యం అని ఎంపీ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు, మాజీ వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ - వరద రాజేశ్వరరావు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేరాల ఛేదనలో పోలీస్ జాగిలాల సేవలు కీలకం

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జనోదయ, జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 19**



జగిత్యాల జిల్లా పోలీస్ విభాగానికి చెందిన 'రాఖీ' అనే నూతన పోలీస్ జాగిలం ఐఐటీఏ మొయినాబాద్‌లో ఎనిమిది నెలల శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకొని జిల్లాకు చేరుకుంది. ఈ సందర్భంగా డాగ్ హ్యాండ్లర్ రమేష్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ను మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రమేష్‌కు శిక్షణ పూర్తి సర్టిఫికెట్‌ను అందజేసి అభినందనలు తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ, నేరాల ఛేదనలో పోలీస్ జాగిలాల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పేలుడు పదార్థాల గుర్తింపు, మాదకద్రవ్యాల స్వాధీనం, నిందితుల గాలింపు, తప్పిపోయిన వ్యక్తుల ఆచూకీ గుర్తించడం వంటి కీలక సందర్భాల్లో జాగిలాల సేవలు అమూల్యమని తెలిపారు. శిక్షణ పొందిన 'రాఖీ' జాగిలం జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో సమర్థంగా సేవలందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ సైదులు, హెడ్ కానిస్టేబుల్ కూర్మ రావు, కానిస్టేబుళ్లు రమేష్, నాంపల్లి పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా జైలులో బాల్క సుమన్

**పరామర్శించిన ఎమ్మెల్యేలు హరీష్ రావు, కోవ లక్ష్మి**



**జనోదయ, ఉమ్మడి ఆదిలాబాద్:** ఆదిలాబాద్ జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను గురువారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ములాఖత్ ద్వారా పరామర్శించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం ప్రభుత్వ కక్ష సాధింపు చర్యేనని మండిపడ్డారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా బాల్క సుమన్, పార్టీ పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ,ప్రజా సమస్యలపై గొంతు ఎత్తుతున్న విపక్ష నేతలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని, ఎన్ని కుట్రలు చేసినా గులాబీ సైన్యం వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యేలు జోగు రామన్న దుర్గం చిన్నయ్య, జీవన్ రెడ్డి, దివాకర్ రావు, భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. జైలు పరిసర ప్రాంతాలు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తాయి.

# ఉచిత పథకాలెందుకు?



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** దేశంలో రాజకీయ పార్టీలు అందిస్తున్న ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్రస్థాయిలో స్పందించింది. తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. ఉచిత పథకాల వల్ల దేశ ఆర్థికాభివృద్ధి కుంటుపడుతుందని కోర్టు హెచ్చరించింది. తమిళనాడులో ఉచిత విద్యుత్ సరఫరా, ఆర్థిక స్థితిగతులపై విచారణ చేపట్టిన కోర్టు, విద్యుత్ పంపిణీ సంస్థకు నిధులు ఎక్కడి నుండి వస్తున్నాయో వివరించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది.సంపన్నులకు ఉచితాలెందుకు?: పేదలకు విద్య, కనీస అవసరాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని కోర్టు అంగీకరించింది. అయితే, పెద్ద పెద్ద భూస్వాములకు కూడా ఉచిత విద్యుత్ అందించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. 'సౌకర్యం కావాలనుకున్నప్పుడు డబ్బులు చెల్లించాలి కదా! పెద్ద భూస్వాములు ఉచితం అని అనవసరంగా లైట్లు, మెషీన్లు వాడుతున్నారు' అని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు.ఎన్నికలకు ముందే ఉచిత పథకాలను ప్రకటించే సంస్కృతిపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు, సామాజికవేత్తలు తమ సిద్ధాంతాలను పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందని హితవు పలికింది. ప్రభుత్వం ఇచ్చే ఉచితాల వెనుక ఉన్నది ప్రజల కష్టార్జితమైన పన్నుల సొమ్ము అని కోర్టు గుర్తు చేసింది. రాష్ట్రాలు అప్పుల్లో ఉన్నప్పటికీ ఉచిత పథకాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించింది. రాష్ట్రాలు వసూలు చేసే ఆదాయంలో కనీసం 25 శాతాన్ని రాష్ట్ర అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ఎందుకు ఉపయోగించ కూడదని ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది.అంతేకాదు, 'ఉచితాలు ఎన్నాళ్లు కొనసాగుతాయి?' అన్న సుప్రీంకోర్టు ప్రశ్న ఇప్పుడు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సవాలుగా మారింది. సంక్షేమం పేరుతో ఆర్థిక క్రమశిక్షణను విస్మరిస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని అత్యున్నత న్యాయస్థానం పరోక్షంగా హెచ్చరించింది.

## వాల్మీకి బోయలను ఎస్టీల్లో చేర్చే అంశంపై

# శాశ్వత పరిష్కారం చూపించండి

**అసెంబ్లీలో ప్రభుత్వ విప్ కాలవ విజ్ఞప్తి**

**జనోదయ: డి. హీరేహాళ్ ఫిబ్రవరి 19**

వెనకబడ్డ వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై కేంద్ర ప్రభుత్వంతో చర్చించి ఓ శాశ్వత పరిష్కారాన్ని సూచించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అసెంబ్లీలో గురువారం ఆయన వాల్మీకి బోయల అంశం గురించి ప్రస్తావించారు. ఆరు దశాబ్దాలకుపైగా అనేక కమిటీలు సిఫార్సు చేస్తున్నా, ఈ అంశం కొలిక్కి రావడం లేదన్న తీవ్ర ఆవేదన వాల్మీకి బోయల్లో వ్యక్తమవుతోందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో 2017లో అసెంబ్లీలో దీనిపై తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపిన విషయాన్ని గుర్తుచేశారు. తదనంతరం భారత జనగణన కమిషన్ ఉప డైరెక్టర్ జనరల్ ఆరు ప్రశ్నలతో రాష్ట్రాన్ని వివరణ కోరగా, 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ. ప్రభుత్వం వాటికి సమాధానం ఇవ్వకపోగా మరో కమిషన్ నియమించి రాయలసీమ ప్రాంతానికి చెందిన వాల్మీకులను మాత్రమే ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా సిఫార్సు చేయడంతో సమస్య కొలిక్కి రాలేదన్నారు.కేంద్రంలో కూడా ఎన్డీఏ కూటమి అధికారంలో ఉండటంతో ఈసారి ఎలాగైనా తమ ఆశలు నెరవేరుతాయని వాల్మీకి బోయలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటున్న ఈ మూడేళ్లలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం సూచించాలని కోరారు. అందుకు అనుగుణంగా కేంద్రానికి ఆరు అంశాలపై సమగ్ర వివరణ ఇచ్చేలా చూడాలని విన్నవించారు. పొరుగునున్న కర్ణాటక రాష్ట్రంలో వాల్మీకి, బోయలను ఎస్టీలుగా గుర్తిస్తున్నారని రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు వివరణ ఇచ్చారు. కేంద్ర సోషియల్ జస్టిస్



మినిస్టర్ తో కూడా ఈఅంశం ప్రస్తావించడం జరిగిందన్నారు. ఇది తీర్చలేని సమస్య అయితే కాదని, ఈసారి తప్పక గట్టిగా ప్రయత్నిద్దామని హామీ ఇచ్చారు. తన నియోజకవర్గమైన రాయదుర్గంతో పాటు ఆదోని ఒకప్పుడు బళ్లారి జిల్లాలో ఉండేవని ఎమ్మెల్యే కాలవ గుర్తుచేశారు. ప్రస్తుతం బళ్లారి జిల్లాలో తమ బంధువులు ఒదరూ ఎస్టీ.లుగా ఉన్నారన్నారు. తాము మాత్రం బీసీ.లుగానే మిగిలిపోయామని ఆవేదన వ్యక్తం చేశారు.

# కేసీఆర్‌ను జాతిపిత అని చెప్పుకోవడానికి సిగ్గుండాలి

**కల్వకుంట్ల కుటుంబం మొత్తం కేసుల్లో ఇరుక్కున్నారు**

**తెలంగాణ సెంటిమెంట్ రాజకీయాలు ఇంకెన్నాళ్లు..స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**జనోదయ, స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 19:**

దేశానికైనా, రాష్ట్రానికైనా ఉన్నది ఒక్కరే జాతిపిత.. ఆయనే మహాత్మా గాంధీ.. కేసీఆర్‌ను జాతిపిత అని చెప్పుకోవడానికి బీఆర్ఎస్ నాయకులకు సిగ్గు ఉండాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్ర స్థాయిలో విమర్శించారు.జఫర్ గడ్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... బీఆర్ఎస్ నాయకులు అధికారం వాళ్ళ జన్మ హక్కుగా, కల్వకుంట్ల కుటుంబ హక్కుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా విపరీతమైన ధోరణితో నీచమైన విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. సభ్యత సంస్కారం లేకుండా స్థాయిని మరిచి విమర్శలు చేయడం మంచిది కాదని అందుకే ప్రజలు ఓటు రూపంలో తిప్పికొట్టారని అన్నారు. ప్రజలు వాళ్ళ మాటలను పట్టించుకోవడం లేదు అనడానికి మున్సిపల్ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని వెల్లడించారు.కల్వకుంట్ల కుటుంబం చేసిన అవినీతి, అక్రమాలకు ప్రజలు బిఆర్ఎస్‌కు ఓటు వేయడానికి సిద్ధంగా లేరని తెలిపారు. మున్సిపల్ ఎన్ని కలలో బిఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా రాలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఒక్కడి వల్లే తెలంగాణ రాలేదని ఎంతో మంది ప్రజలు, విద్యార్థులు, యువకులు, మేధావుల ఉద్యమ ఫలితం వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అవినీతి, అక్రమాలకు పాల్పడి వందల ఎకరాల భూములు, వేల కోట్ల ఆస్తులు సంపాదించుకున్నారని ఆరోపించారు. 2014కు ముందు కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు ఎన్ని ఇప్పుడు ఉన్న ఆస్తులు ఎన్నో ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. ఇన్ని ఆస్తులు మీరు కష్టపడి చెమటోడ్చి సంపాదించారా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం వాళ్ళ అయ్యా సొత్తులా మాట్లాడుతున్నారని అన్నారు. కల్వకుంట్ల కుటుంబంలోని ప్రతీ ఒక్కరూ కేసులలో ఇరుక్కున్నారని వాళ్ళు కేసులలో ఇరుక్కుంటే తెలంగాణనే అవమానిస్తున్నారని మాట్లాడుతున్నారని అన్నారు. ఇంకా ఎన్ని రోజులు తెలంగాణ సెంటిమెంట్‌ను వాడుకొని రాజకీయాలు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారని తెలిపారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికలలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 50శాతానికి పైగా ఓట్లు సాధించి, 70శాతానికి పైగా స్థానాల్లో విజయం సాధించామని తెలిపారు.

**తలసేమియా చిన్నారుల కోసం**

**ఎన్ ఎస్ ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో**

# రక్తదాన శిబిరం




**జనోదయ,హనుమకొండ:ఫిబ్రవరి 19:** తలసేమియా బాధిత చిన్నారులను ఆదుకునే ఉద్దేశంతో ఎన్ ఎస్ ఎస్ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించబడింది. ఛత్రపతి శివాజీ జయంతి, దెంచనాల కిరణ్ జన్మదినం సందర్భంగా హనుమకొండ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్‌లో రక్తదాన శిబిరాన్ని ఎన్ ఎస్ ఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నరేంద్ర నాగవెల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, న్యాయవాది వద్దిరాజు గణేష్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.